(సమగ్ర తెలుగు డిజిటల్ దినపత్రిక)

# ప్రజావేదిక

PRAJA VEDIKA TELUGU DAILY




తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి : 4 సంచిక : 212 (కాంప్లిమెంటరీ కాపీ) ఎడిటర్:వెంకన్న 14-05-2026 పేజీలు : 6 Digital Edition



## రాష్ట్రవ్యాప్తంగా మెగా గ్రోత్ కారిడార్లు

2లో

**ఖమ్మం, వరంగల్, కరీంనగర్‌లకు ఔటర్ రింగురోడ్లు**

హైదరాబాద్:
ప్రధాన నగరాల్లో పెరుగుతున్న పార్కింగ్ సమస్యపై దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ఉబర్ సంస్థకు సూచించారు. అవకాశం ఉంటే మల్టీలెవల్ పార్కింగ్ కేంద్రాల ఏర్పాటుకు ముందుకు రావాలని ఆయన కోరారు.



## పీఎం కాన్వాయ్ సగానికి తగ్గింపు

2లో

- తనతోనే ప్రారంభించిన ప్రధాని మోదీ
- కేవలం రెండు వాహనాలతో కాన్వాయ్
- ఎలక్ట్రిక్ వాహనాల సంఖ్య పెంచాలని సూచన
- ఇంధన పొదుపు కోసం ప్రభుత్వంలో విద్యుత్తు వాహనాలు వినియోగించాలన్న సీఎం రేవంత్‌రెడ్డి
- తనతో సహా అన్నిస్థాయుల్లో కాన్వాయ్‌లను సగానికి కుదించాలని ఏపీ సీఎం చంద్రబాబు నిర్ణయం
- ఇదే బాటలో పలు ఇతర రాష్ట్రాల సీఎంలు కూడా..
- తనతోనే ప్రారంభించిన ప్రధాని మోదీ
- కేవలం రెండు వాహనాలతోనే కాన్వాయ్
- ఇంధన పొదుపు కోసం మార్పులు
- అదే బాటలో పలువురు సీఎంలు, మంత్రులుపశ్చిమాసియాలో సంక్షోభం నేపథ్యంలో పొదుపు పాటించాలని,
- ఇంధనంతో నడిచే వాహనాల వాడకాన్ని తగ్గించుకోవాలని ఇటీవల పిలుపునిచ్చిన మోదీ..



## వరికి మరో రూ.72

**అన్నదాతలకు ఊరటనిస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. 2026-27 ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్‌కు సంబంధించి 14 రకాల పంటలకు కనీస మద్దతు ధరలను (ఎమ్మెస్పీ) పెంచేందుకు.... పంటలకు మద్దతు ధర పెంచుతూ కేంద్ర క్యాబినెట్ నిర్ణయం**

**అత్యధికంగా పొద్దుతిరుగుడుకు రూ.622 పెంపు**

**మొక్కజొన్న, పప్పుధాన్యాలు, నూనెగింజలకు కూడా..**

**రూ.20,667 కోట్లతో గుజరాత్‌లో సెమీ హైస్పీడ్ రైల్వేట్రాక్**

**నాగ్‌పూర్ ఎయిర్‌పోర్టు ఆధునికీకరణకు పచ్చజెండా**

న్యూఢిల్లీ, మే 13 అన్నదాతలకు ఊరటనిస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. 2026-27 ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్‌కు సంబంధించి 14 రకాల పంటలకు కనీస మద్దతు ధరలను (ఎమ్మెస్పీ) పెంచేందుకు ప్రధాని మోదీ నేతృత్వంలోని మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది. 2లో



## చైనాలో ట్రంప్

వాషింగ్టన్/బీజింగ్ : అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మూడు రోజుల పర్యటనలో భాగంగా బీజింగ్‌కు చేరుకున్నారు. తొమ్మిదేండ్ల తర్వాత బీజింగ్ పర్యటనకు వచ్చిన అమెరికా అధ్యక్షుడికి విమానాశ్రయంలో అధికారులు స్వాగతం పలికారు. చైనా పతాకాల రెపరెపల మధ్య ఎర్రతివాచీపై యూఎస్ అధ్యక్షుడి అడుగులు ముందుకు సాగాయి.ట్రంప్‌తో పాటు మస్క్, టిమ్‌కుక్..చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో చర్చల కోసం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో పాటు తాను కూడా బీజింగ్‌కు వెళ్లినట్టు ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ పేర్కొన్నారు. 2లో



## బలపరీక్షలో నెగ్గిన విజయ్

చెన్నై: తమిళనాడులో నూతనంగా కొలువుదీరిన విజయ్ నేతృత్వంలోని టీవీకే ప్రభుత్వం విశ్వాస పరీక్షలో గట్టెక్కింది. విజయ్‌కు అనుకూలంగా 144 ఓట్లు, వ్యతిరేకంగా 22 ఓట్లు వచ్చాయి. పీఎంకే, బీజేపీకి చెందిన మొత్తం ఐదుగురు ఎమ్మెల్యేలు తటస్థంగా నిలిచారు. విజయ్ ప్రభుత్వం బల పరీక్షలో నెగ్గినట్టు స్పీకర్ జేసీడీ ప్రభాకర్ ప్రకటించారు.. మే 13వ తేదీలోగా మెజారిటీ నిరూపించుకోవాలని గవర్నర్ రాజేంద్ర ఆర్లేకర్ ఆదేశించిన నేపథ్యంలో బుధవారం 'ఫ్లోర్ టెస్ట్' నిర్వహించారు. 2లో

## రోప్ తెగి కిందపడిన లిఫ్ట్... తెలంగాణ మంత్రికి తప్పిన ప్రమాదం

**కరీంనగర్ ఒక ప్రైవేటు ఆసుపత్రిలో ప్రమాదం**

**రైతును పరామర్శించి వస్తుండగా ఘటన**

**మొదటి అంతస్తు నుంచి కిందపడిన లిఫ్ట్**

**మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కు స్వల్ప గాయాలు**



తెలంగాణ రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కు పెను ప్రమాదం తప్పింది. ఆయన లిఫ్ట్‌లో ఉండగా రోప్ తెగిపోయింది. వెంటనే అప్రమత్తమైన సిబ్బంది ఆయనను బయటకు తీశారు. కరీంనగర్‌లో ఒక ప్రైవేటు ఆసుపత్రిలో ఉన్న ఒక రైతును పరామర్శించేందుకు ఆయన వెళ్ళిన సమయంలో ఈ ప్రమాదం జరిగింది. లిఫ్ట్ రోప్ తెగిన ఘటనలో మంత్రికి స్వల్ప గాయాలయ్యాయి. వైద్యులు ఆయనకు చికిత్స అందించారు.

మంత్రి రైతును పరామర్శించేందుకు మొదటి అంతస్తు నుంచి కిందకు వచ్చేందుకు లిఫ్ట్ ఎక్కారు. లిఫ్ట్ కిందకు వస్తుండగా సాంకేతిక లోపం కారణంగా రోప్ తెగి ఒక్కసారిగా కుప్పకూలింది. దీంతో లిఫ్ట్ ఫస్ట్ ఫ్లోర్ నుంచి కిందకు పడిపోయింది. దీంతో మంత్రి లిఫ్ట్‌లో ఇరుక్కుపోయారు. వెంటనే స్పందించిన భద్రతా సిబ్బంది, పోలీసులు లిఫ్ట్ తలుపు తెరిచి మంత్రిని సురక్షితంగా బయటకు తీసుకువచ్చారు. 2లో

## భూమికి దూరంగా వెళ్లిపోతున్న 'చందమామ'!

- భూమి నుంచి ఏటా 3.8 సెంటీమీటర్ల చొప్పున చంద్రుడు దూరమవుతున్న వైనం
- చంద్రుడి గురుత్వాకర్షణ వల్ల ఏర్పడే సముద్రపు ఆటుపోట్లే దీనికి ప్రధాన కారణం
- ఈ ప్రక్రియ వల్ల భూమి భ్రమణ వేగం తగ్గి రోజు నిడివి క్రమంగా పెరుగుతోంది
- వాతావరణ మార్పుల వల్ల మంచు కరగడం ఈ ప్రక్రియను మరింత ప్రభావితం చేస్తోందిఇది భూమి చరిత్రలో ముఖ్యమైన మార్పు అని నిపుణులు విశ్లేషిస్తున్నారు

మనకు రాత్రిపూట వెన్నెల కురిపించే చందమామ భూమి నుంచి నెమ్మదిగా దూరంగా జరిగిపోతున్నాడా? దీనివల్ల భూమిపై రోజు నిడివి పెరుగుతోందా? అంటే అవుననే అంటున్నారు శాస్త్రవేత్తలు. చంద్రుడు ఏటా సుమారు 1.5 అంగుళాలు (3.8 సెం.మీ.) చొప్పున భూమికి దూరమవుతున్నాడని, ఈ ప్రక్రియనే 'లూనార్ రిసెషన్' అని పిలుస్తారు.



ఇదంతా ఆటుపోట్ల వల్లే..

ఈ ప్రక్రియ వెనుక ఉన్న ప్రధాన కారణం భూమి, చంద్రుడి మధ్య ఉండే గురుత్వాకర్షణ సంబంధం, దానివల్ల ఏర్పడే సముద్రపు ఆటుపోట్లే. లండన్‌కు చెందిన జియోఫిజిక్స్ ప్రొఫెసర్ డేవిడ్ వాల్‌థామ్ ప్రకారం, చంద్రుడి ఆకర్షణ శక్తి సముద్రాల్లో ఆటుపోట్లను సృష్టిస్తుంది. భూమి తన అక్షం మీద వేగంగా తిరగడం వల్ల, ఈ ఆటుపోట్ల ప్రభావం భూభ్రమణ వేగానికి ఒక బ్రేక్‌లా పనిచేసి, దాని వేగాన్ని స్వల్పంగా తగ్గిస్తుంది. ఈ క్రమంలో బదిలీ అయిన శక్తితో చంద్రుడు తన కక్ష్యలో కొంచెం పైకి నెట్టబడి, భూమి నుంచి మరింత దూరంగా వెళతాడు.చరిత్రలో, భవిష్యత్తులో మార్పులు

కోట్లాది సంవత్సరాల క్రితం భూమిపై రోజు నిడివి కేవలం 13 గంటల లోపే ఉండేది. చంద్రుడు భూమికి చాలా దగ్గరగా ఉండటమే దీనికి కారణం. ప్రస్తుతం ప్రతి శతాబ్దానికి రోజు నిడివి సుమారు 1.09 నుంచి 1.78 మిల్లీసెకన్ల చొప్పున పెరుగుతోంది. వాతావరణ మార్పుల కారణంగా ధ్రువాల వద్ద మంచు కరిగి సముద్ర మట్టాలు పెరగడం ఈ ప్రక్రియను మరింత వేగవంతం చేస్తోందని నిపుణులు భావిస్తున్నారు.

అపోలో మిషన్‌లో భాగంగా చంద్రుడిపై అమర్చిన రిఫ్లెక్టర్ల సహాయంతో ఈ దూరాన్ని శాస్త్రవేత్తలు కచ్చితంగా కొలుస్తున్నారు. అయితే, ఈ మార్పు మన దైనందిన జీవితంలో గమనించలేనంత సూక్ష్మంగా ఉంటుంది. వివరిస్తున్నారు. 2లో

## పొదుపు మంత్రం!

న్యూఢిల్లీ, మే 13: పశ్చిమాసియాలో సంక్షోభం నేపథ్యంలో పొదుపు పాటించాలని, ఇంధనంతో నడిచే వాహనాల వాడకాన్ని తగ్గించుకోవాలని ఇటీవల పిలుపునిచ్చిన మోదీ.. ఆ చర్యల అమలును తనతోనే ప్రారంభించారు. దీనిలో భాగంగా తన కాన్వాయ్ పరిణామాన్ని భారీగా తగ్గించుకున్నారు. బుధవారం ఆయన ఢిల్లీలో కేవలం రెండు వాహనాల కాన్వాయ్‌తో ప్రయాణిస్తూ కనిపించారు. వీవీఐపీల ప్రయాణాల్లో కనిపించే భారీ కాన్వాయ్‌కు భిన్నంగా ఆయన రేంజ్ రోవర్, ఫార్చ్యునర్ వాహనాలతో మాత్రమే ప్రయాణించారు. సాధారణంగా ప్రధాని కాన్వాయ్‌లో సాయుధ మెర్సిడట?స-మేబ్యాక్ ఎస్650 గార్డ్, రేంజ్ రోవర్లు, టయోటా ఫార్చ్యునర్లు, ఎస్కార్ట్ వాహనాలు, జామర్ యూనిట్లు, డెకాయ్ కార్లు, అంబులెన్స్‌తో సహా దాదాపు 12 నుంచి 15 వరకూ వాహనాలు ఉంటాయి. అయితే పొదుపు చర్యలను ప్రోత్సహించడంతో పాటు ఇంధన వినియోగాన్ని తగ్గించడమే లక్ష్యంగా తన కాన్వాయ్‌లోని వాహనాలను 50% వరకూ తగ్గించాలని, వాహన శ్రేణిలో విద్యుత్తు వాహనాల సంఖ్యను పెంచాలని స్పెషల్ ప్రొటెక్షన్ గ్రూప్(ఎస్పీజీ)ను మోదీ ఆదేశించారు. అయితే దీనికోసం కొత్త వాహనాలు కొనుగోలు చేయొద్దని స్పష్టం చేశారు. కాగా, 'బ్లూ బుక్'లో నిర్దేశించిన తప్పనిసరి భద్రతా ప్రొటోకాల్‌పై రాజీ పడకుండానే..కాన్వాయ్ కుదింపుపై ప్రధాని ఆదేశాలను ఎస్పీజీ అమలు చేయడం ప్రారంభించిందని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ప్రధాని నిర్ణయాన్ని బీజేపీ అధ్యక్షుడు నితిన్ నబిన్ ప్రశంసించారు. తాను దేశానికి నిజమైన సేవకుడినని ఆయన మరోసారి నిరూపించుకున్నారని కొనియాడారు. తన కాన్వాయ్‌లోనూ వాహనాలను తగ్గిస్తున్నట్లు ప్రకటించారు. మంత్రిత్వ శాఖల్లోనూ ప్రణాళికలుప్రధాని మోదీ విజ్ఞప్తి మేరకు ఇంధన పొదుపు చర్యలు పాటించడంతో పాటు అనవసర ఖర్చులను తగ్గించుకొనే లక్ష్యంతో పలు మంత్రిత్వ శాఖలు, విభాగాలు ప్రణాళికలను సిద్ధం చేస్తున్నాయి. ఉద్యోగులు మెట్రో సేవలను వినియోగించుకొనేలా ప్రోత్సహించడం, కార్ పూలింగ్ తదితర చర్యలు చేపట్టే అవకాశం ఉందని ఉన్నతాధికారులు తెలిపారు. మరోవైపు ఇంధన పొదుపుపై ప్రధాని చేసిన విజ్ఞప్తి మేరకు అమిత్ షా సైతం తన కాన్వాయ్ పరిమాణాన్ని తగ్గించుకున్నట్లు సమాచారం. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఇంధన పొదుపు చర్యల అమలు ప్రారంభమైంది. ఢిల్లీ సీఎం రేఖా గుప్తా, రాజస్థాన్ సీఎం భజన్‌లాల్ శర్మ, మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్ తమ కాన్వాయ్‌ల్లోని వాహనాల సంఖ్యను తగ్గించాలని నిర్ణయించారు.అనవసర విదేశీ ప్రయాణాలు మానుకోవాలని, సమావేశాలకు వర్చువల్‌గా హాజరు కావాలని మంత్రులను మహారాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. మంత్రుల కాన్వాయ్‌ల్లో తక్షణమే 50% కోతలు విధిస్తూ సీఎం ఫడణవీస్ ఆదేశాలు జారీ చేశారు. మంత్రులు, అధికారుల విదేశీ పర్యటనలను ప్రభుత్వం రద్దు చేసింది.గుజరాత్ సీఎం భూపేంద్ర పటేల్ తన కాన్వాయ్‌ను రెండు వాహనాలకు పరిమితం చేయాలని నిర్ణయించారు. రాష్ట్రంలో నిర్వహించే కార్యక్రమాలకు హెలికాప్టర్ వినియోగించకూడదని గుజరాత్ గవర్నర్ నిర్ణయం తీసుకున్నారు. విద్యార్థులు, టీచర్లు సైకిళ్లు, ఈవీలకు ప్రాధాన్యం ఇచ్చేలా వారంలో ఒకరోజును 'కెమికల్ ఇంజన్ ఫ్రీ డే'గా పాటించాలని వర్సిటీల వీసీలను ఆదేశించారు. ఢిల్లీ మంత్రులు, ప్రభుత్వ అధికారులు వీలైనంత తక్కువగా వాహనాలను వినియోగించాలని సీఎం రేఖా గుప్తా ఆదేశించారు. బస్సులు, మెట్రో సేవలను ఎక్కువగా వినియోగించుకోవాలని ప్రజలను కోరారు.మంత్రులు, అధికారులు తమ కాన్వాయ్‌ల పరిమాణాన్ని 50% తగ్గించాలని యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ ఆదేశించారు. వర్క్ ఫ్రం హోంకు ప్రాధాన్యం ఇవ్వాలని కార్యాలయాలను కోరారు. బిహార్ సీఎం సమ్రాట్ చౌధరి తన కాన్వాయ్‌ను కుదించాలని ఆదేశించారు. పొదుపు చర్యల్లో భాగంగా గవర్నర్, సీఎం, మంత్రులు, అధికారుల కాన్వాయ్‌లను తగ్గించాలని అస్సాం ప్రభుత్వం నిర్ణయించింది. మిగతా రాష్ట్రాల్లో నాయకులు కూడా ఇలాంటి పొదుపు నిర్ణయాలను తీసుకున్నారు. ముఖ్యంగా విదేశీ పర్యటలను రద్దు చేశారు.

## బలపరీక్షలో నెగ్గిన విజయ్

చెన్నై: . మే 13వ తేదీలోగా మెజారిటీ నిరూపించుకోవాలని గవర్నర్ రాజేంద్ర ఆర్లేకర్ ఆదేశించిన నేపథ్యంలో బుధవారం 'ఫ్లోర్ టెస్ట్' నిర్వహించారు. విశ్వాస పరీక్షపై తీర్మానాన్ని సీఎం విజయ్ ప్రవేశపెట్టారు. తమిళనాడు అసెంబ్లీ చర్చ సందర్భంగా తొలుత మాట్లాడిన కాంగ్రెస్ సభ్యులు తాము విజయ్‌కు మద్దతు ఇస్తున్నట్టు ప్రకటించారు. విజయ్ సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తీసుకున్న తొలి మూడు నిర్ణయాలపై హర్షం వ్యక్తం చేశారు. ఆ తర్వాత వామపక్షాలు విజయ్‌కు మద్దతు ప్రకటించాయి.సీఎం విజయ్ ప్రమాణస్వీకారానికి ముందు గవర్నర్ ఆర్లేకర్ పలుమార్లు తిరస్కరించిన తీరుపై సీపీఐ(ఎం) అభ్యంతరం వ్యక్తం చేసింది. తమిళనాడులో గవర్నర్ రూల్‌ను అడ్డుకోవాలనే అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. కేంద్ర ప్రభుత్వం తమిళనాడు హక్కులను కాలరాస్తోందని సీపీఐ ఆరోపించింది. విజయ్ ఐదేండ్ల పాటు కొనసాగాలని వీసీకే ఆశాభావం వ్యక్తం చేసింది. అయితే ఓఎస్డీగా వ్యక్తిగత జ్యోతిష్యుడిని విజయ్ నియమించడంపై అభ్యతరం వ్యక్తం చేసింది. విజ్ఞానశాస్త్రానికి సీఎం అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించింది. ఏఎంఎంకే బహిష్కృత ఎమ్మెల్యే కామరాజు సైతం విజయ్‌కు మద్దతు ఇచ్చారు. ఒక్క ఎమ్మెల్యే ఉన్న డీఎండీకే సైతం విజయ్‌కు మద్దతు తెలిపింది.డఎంకే వాకౌట్‌డీఎంకేతో పాటు అన్నాడీఎంకే పళనిస్వామి వర్గం వ్యతిరేకించాయి. బలపరీక్షకు ముందుగానే విజయ్, తమిళనాడు ప్రజల విశ్వాసాన్ని కోల్పోయారని డీఎంకే నేత ఉధయనిధి స్టాలిన్ ఆరోపించారు. 65 శాతం తమిళనాడు ఓటర్లు విజయ్‌కి వ్యతిరేకంగా ఓటు వేశారని పేర్కొన్నారు. తమ కూటమి పక్షాలతోనే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారని ఎద్దేవా చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఎలా నెరవేరుస్తారని విజయ్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తమిళనాడులో రీల్ ప్రభుత్వం కాకుండా రియల్ ప్రభుత్వం ఉండాలని పేర్కొన్నారు. ఈ క్రమంలోనే ఓటింగ్‌కు దూరంగా ఉంటామని చెబుతూ 59 ఎమ్మెల్యేలు ఉన్న డీఎంకే వాకౌట్ చేసింది.అయితే బీజేపీ మాత్రం ఈ ఓటింగ్‌లో 'తటస్థంగా' ఉండాలని నిర్ణయించింది. అన్బుమణి రామదాస్ నేతృత్వంలోని పీఎంకే ఓటింగ్‌కు దూరంగా ఉంటున్నట్లు వెల్లడించింది. మరోవైపు అన్నాడీఎంకే పళనిస్వామి వర్గం విజయ్‌కు ఓటు వ్యతిరేకంగా ఓటు వేస్తామని ముందే చెప్పింది. విజయ్ ప్రభుత్వం తమ పార్టీలోని కొందరు ఎమ్మెల్యేలకు డబ్బు ఆశ చూపి ఆకర్షించే ప్రయత్న చేసిందని ఆరోపించారు. మరోవైపు అన్నాడీంకే షణ్ముగం వర్గం పళనిస్వామి వ్యాఖ్యలను ఖండించింది. 25 మంది షణ్ముగం వర్గం ఎమ్మెల్యేలు ప్రభుత్వానికి మద్దతుగా నిలిచారు.మద్దతిచ్చిన వారికి విజయ్ కృతజ్ఞతలు

చర్చ అనంతరం టీవీకే ప్రభుత్వానికి మద్దతిచ్చిన అందరికీ విజయ్ కృతజ్ఞతలు తెలిపారు. తమ ప్రభుత్వం పూర్తి ఐదేండ్ల కాలం పాలిస్తుందని విజయ్ ధీమా వ్యక్తం చేశారు. టీవీకే ప్రభుత్వం సంపూర్ణ లౌకిక విధానాన్ని అవలంబిస్తుందని విజయ్ స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హామీలను కూడా కొనసాగిస్తామని చెప్పారు. టీవీకే ప్రభుత్వం ఓటు వేయనివారిది కూడా అని విజయ్ పేర్కొన్నారు.టీవీకే ఎమ్మెల్యేకు సుప్రీం కోర్టులో ఊరట ఒక్క ఓటు తేడాతో గెలిచిన టీవీకే ఎమ్మెల్యే శ్రీనివాస సేతుపతికి సుప్రీంకోర్టులో ఊరట లభించింది. ఫ్లోర్ టెస్ట్లో పాల్గొనకూడదని మద్రాసు హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై సుప్రీంకోర్టు స్టే విధించింది. తమిళనాడు అసెంబ్లీలో ఓటు హక్కు వినియోగానికి అవకాశం కల్పించింది.

## ఉబర్ ఎక్సలెన్స్ సెంటర్ విస్తరణ

హైదరాబాద్:

ప్రధాన నగరాల్లో పెరుగుతున్న పార్కింగ్ సమస్యపై దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ఉబర్ సంస్థకు సూచించారు. అవకాశం ఉంటే మల్టీలెవల్ పార్కింగ్ కేంద్రాల ఏర్పాటుకు ముందుకు రావాలని ఆయన కోరారు. బుధవారం హైదరాబాద్ జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఉబెర్ సంస్థ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సీఈవో) దారా ఖోస్రోషాహి నేతృత్వంలోని ప్రతినిధి బృందం భేటీ అయింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి తెలంగాణలో ఉబెర్ సంస్థ వ్యాపార కార్యకలాపాలను దారా ఖోస్రోషాహి వివరించారు. హైదరాబాద్‌లో ఉబెర్ ఎక్సెలెన్స్ సెంటర్ ను విస్తరిస్తున్నట్టు ఆయన తెలిపారు. అమెరికా వెలుపల ఏర్పాటు చేసిన తొలి సెంటర్ ఇదేననీ, ఇక్కడ 600 మంది ఇంజినీర్లు పనిచేస్తున్నట్టు ప్రకటించారు. భారత్ ఫ్యూచర్ సిటీలో ఉబెర్ కార్పొరేట్ ఆఫీస్ నిర్మాణానికి ఆయన ముందుకు వచ్చారు. భవిష్యత్తులో మరింత విస్తరణకు ఆసక్తిగా ఉన్నామని దారా ఖోస్రోషాహి తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ సహకారం ఉండాలని ఆయన ముఖ్యమంత్రిని కోరారు. దేశంలోని ప్రధాన నగరాల్లో పార్కింగ్ ప్రధాన సమస్యగా మారిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. భవిష్యత్తులో ఇది మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. మల్టీలెవల్ పార్కింగ్ కేంద్రాల ఏర్పాటు పై దృష్టి సారించాలని ఉబెర్ ప్రతినిధులకు సీఎం సూచించారు. మెట్రో స్టేషన్ల దగ్గర తగిన పార్కింగ్ సౌకర్యం లేదని తెలిపారు. దీని వల్ల అనేక ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. ఈవీ చార్జింగ్ సెంటర్లతో పాటు పార్కింగ్ సెంటర్లు ఏర్పాటు చేస్తే బాగుంటుందని సీఎం సూచించారు. ముఖ్యమంత్రి సూచనపై తప్పకుండా అధ్యయనం చేస్తామని ఉబెర్ ప్రతినిధి బృందం తెలిపింది.

హైదరాబాద్‌కు సమీపంలో భారత్ ఫ్యూచర్ సిటీ నిర్మిస్తున్నట్టు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉబెర్ ప్రతినిధులకు వివరించారు. 30 వేల ఎకరాల్లో నిర్మించే ఈ సిటీ ప్రపంచంలోనే ప్రత్యేకమైనదన్నారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన 500 కంపెనీలను ఫ్యూచర్ సిటీకి ఆహ్వానిస్తున్నామనీ, ఇప్పటికే పలు సంస్థలు తమ కార్యకలాపాల కోసం ముందుకు వచ్చాయని సీఎం తెలిపారు. శంషాబాద్ విమానాశ్రయానికి 25 కిలోమీటర్ల దూరంలోనే ఫ్యూచర్ సిటీ ఉందని ముఖ్యమంత్రి తెలిపారు. గత డిసెంబర్‌లో ఇక్కడ నిర్వహించిన గ్లోబల్ సమ్మిట్‌లో 100కు పైగా కంపెనీలు పాల్గొని పెట్టుబడులకు ముందుకు వచ్చాయని వివరించారు. ఈ సందర్భంగా ఫ్యూచర్ సిటీలో ఉబెర్ కార్పొరేట్ ఆఫీస్ నిర్మాణానికి సీఈఓ దారా ఖోస్రోషాహి ఆసక్తి చూపించారు. ఈ సమావేశంలో ఉబెర్ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ (సీబీవో) మధు కన్నన్, ఉబెర్ ఇండియా సౌత్ ఆసియా ప్రెసిడెంట్ ప్రభ్‌జీత్ సింగ్, చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ ప్రవీణ్ నిప్పల్లి నాగ, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి పాల్గొన్నారు.

## వరికి మరో రూ.72

న్యూఢిల్లీ, మే 13 అన్నదాతలకు ఊరటనిస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. 2026-27 ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్‌కు సంబంధించి 14 రకాల పంటలకు కనీస మద్దతు ధరలను (ఎమ్మెస్పీ) పెంచేందుకు ప్రధాని మోదీ నేతృత్వంలోని మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది. రైతులకు పెట్టుబడిపై కనీసం 50% లాభం చేకూర్చాలన్న లక్ష్యంతో ఈ నిర్ణయాలు తీసుకున్నట్లు వెల్లడించింది. వరికి మద్దతు ధరను రూ.72 పెంచారు. దీనితో సాధారణ రకం మద్దతు ధర క్వింటాల్‌కు రూ.2,441కి చేరింది. అత్యధికంగా పొద్దుతిరుగుడు గింజలకు క్వింటాల్ రూ.622 మేర ధర పెంచారు. ఆర్థిక వ్యవహారాల మంత్రివర్గ ఉప సంఘం(సీసీఈఏ)లో తీసుకున్న నిర్ణయాలను మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. 2014-2026 మధ్య వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయని చెప్పారు. రైతుల నుంచి వరి ధాన్యం సేకరణ, చెల్లింపులు భారీగా పెరిగాయన్నారు. 2004-14 మధ్య వరి రైతులకు రూ. 4.44 లక్షల కోట్లు చెల్లించగా.. 2014-26 మధ్య ఈ మొత్తం రూ.16.08 లక్షల కోట్లకు చేరిందని వివరించారు. తాజా ధరల పెరుగుదలతో.. పెసర సాగు చ్టస రైతులకు అత్యధికంగా 61 శాతం లాభం వచ్చే అవకాశం ఉందన్నారు. తర్వాత మొక్కజొన్న, సజ్జ రైతులకు 56శాతం, కంది రైతులకు 54 శాతం మేర లాభం చేకూరుతుందన్నారు. నూనెగింజలు, పప్పుధాన్యాల సాగును ప్రోత్సహించే ఉద్దేశంతో ఆ పంటలకు మద్దతు ధర పెంచామన్నారు. ఇక రూ.20,667 కోట్లతో గుజరాత్‌లో సర్ఖేజ్-ధొలేరా సెమీ హైస్పీడ్ రైల్వేట్రాక్ నిర్మాణానికి, నాగ్‌పూర్ అంతర్జాతీయ విమానాశ్రయం ఆధునీకరణకు కేబినెట్ ఆమోదం తెలిపినట్టు వెల్లడించారు.

| పంట | ఎమ్మెస్పీ (క్వింటాల్‌కు) | పెరిగిన మొత్తం |
|---|---|---|
| వరి (సాధారణ) | 2,441 | 72 |
| వరి (గ్రేడ్-ఏ) | 2,461 | 72 |
| జొన్న (హైబ్రిడ్) | 4,023 | 324 |
| జొన్న (మల్దండి) | 4,073 | 324 |
| సజ్జలు | 2,900 | 125 |
| రాగులు | 5,205 | 319 |
| మొక్కజొన్న | 2,410 | 10 |
| కందులు | 8,450 | 450 |
| పెసర | 8,780 | 12 |
| మినుములు | 8,200 | 400 |
| వేరుశనగ | 7,517 | 254 |
| పొద్దుతిరుగుడు | 8,343 | 622 |
| సోయాబీన్ (పచ్చ) | 5,708 | 380 |
| నువ్వులు | 10,346 | 500 |
| అవిసెలు | 10,052 | 515 |
| పత్తి (మధ్యస్థ పింజ) | 8,267 | 557 |
| పత్తి (పొడుగు పింజ) | 8,667 | 557 |

# చైనాలో ట్రంప్

వాషింగ్టన్/బీజింగ్ : అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మూడు రోజుల పర్యటనలో భాగంగా బీజింగ్‌కు చేరుకున్నారు. తొమ్మిదేండ్ల తర్వాత బీజింగ్ పర్యటనకు వచ్చిన అమెరికా అధ్యక్షుడికి విమానాశ్రయంలో అధికారులు స్వాగతం పలికారు. చైనా పతాకాల రెపరెపల మధ్య ఎర్రతివాచీపై యూఎస్ అధ్యక్షుడి అడుగులు ముందుకు సాగాయి.ట్రంప్‌తో పాటు మస్క్, టిమ్‌కుక్..చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో చర్చల కోసం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో పాటు తాను కూడా బీజింగ్‌కు వెళ్లినట్టు ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ పేర్కొన్నారు. అమెరికా అధికారులతో పాటు యాపిల్ సీఈవో టిమ్‌కుక్, ఎన్‌విడియాకు చెందిన జెన్సన్ హువాంగ్ వంటి దేశ అగ్రశ్రేణి కార్పొరేట్ ఎగ్జిక్యూటివ్‌లు చైనాకు వెళ్లినట్టు తెలుస్తోంది. దీంతో చైనాతో అమెరికా టెక్‌కు సంబంధించి పెద్ద ఒప్పందం చేసుకునే అవకాశం ఉన్నట్టు వార్తలు వస్తున్నాయి.

**హార్ముజ్‌ను తెరిచేలా ఇరాన్‌ను ఒప్పించండి**

హార్ముజ్ జలసంధిని తిరిగి తెరిచేలా ఇరాన్‌ను ఒప్పించాల్సిందిగా అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబియో, ఆర్థిక మంత్రి స్కాట్ బెస్సెంట్ సహా పలువురు మంత్రులు, అధికారులు చైనాపై ఒత్తిడి తెస్తున్నారు. ఇరాన్ యుద్ధాన్ని చైనా బాహాటంగానే వ్యతిరేకిస్తున్న విషయం తెలిసిందే. సంయమనం పాటించాలని, చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలని ఇరు పక్షాలకు సూచిస్తోంది.నేడు జిన్‌పింగ్‌తో భేటీ


బుధవారం సాయంత్రం బీజింగ్ చేరుకున్న ట్రంప్ లాంఛనప్రాయమైన స్వాగత కార్యక్రమం అనంతరం తాను బస చేసే హోటల్‌కు చేరుకున్నారు. గురువారం అధికారిక విందుకు హాజరైన తర్వాత శుక్రవారం జిన్‌పింగ్‌తో చర్చలు జరుపుతారు. అనంతరం అమెరికతిరిగి పయనమవుతారు. దక్షిణ కొరియాలోని బుసాన్‌లో గత సంవత్సరం అక్టోబరులో ఆసియా'పసిఫిక్ ఆర్థిక సహకార సదస్సు జరిగినప్పుడు ట్రంప్, జిన్‌పింగ్ సమావేశమయ్యారు. ఆ తర్వాత ఇరువురు నేతలు భేటీ కావడం ఇదే మొదటిసారి. అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ చైనాలో పర్యటించడం ఇది రెండోసారి. రెండోసారి అధ్యక్ష బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారి బీజింగ్ వచ్చారు. జిన్‌పింగ్ ఈ సంవత్సరం చివరలో అమెరికాలో పర్యటించే అవకాశం ఉంది.చర్చించే అంశాలు ఇవే

అమెరికా ఆహార పదార్థాలు, విమానాలను ఎక్కువగా కొనుగోలు చేసేలా చైనాతో ఒప్పందం కుదుర్చుకోవాలని ట్రంప్ భావిస్తున్నారు. జిన్‌పింగ్‌తో ఇతర విషయాల కంటే వాణిజ్యం పైనే ఎక్కువగా చర్చిస్తానని ట్రంప్ ఇప్పటికే చెప్పారు. అందుకే ట్రంప్‌తో పాటు టెస్లా సీఈఓ ఎలన్ మస్క్, ఆపిల్ సీఈఓ టిమ్ కుక్ సహా పలువురు అమెరికా వ్యాపారవేత్తలు కూడా చైనా పర్యటకు వచ్చారు. ట్రంప్, జిన్‌పింగ్ మధ్య జరిగే చర్చలలో వాణిజ్యంతో పాటు ఆర్థిక అంశాలు కూడా ప్రస్తావనకు వచ్చే అవకాశం ఉంది. అమెరికా నుంచి బోయింగ్ విమానాలు, వ్యవసాయోత్పత్తుల కొనుగోలు, ఇంధన సరఫరాలపై చైనా ఒప్పందం కుదుర్చుకుంటుందని భావిస్తున్నారు. ఐదు వందల బోయింగ్ 737 జెట్ విమానాలు, అనేక జీఈ-పవర్డ్ వైడ్‌బాడీ యుద్ధ విమానాల కొనుగోలుకు సంబంధించిన ఒప్పందంపై బోయింగ్, చైనా అధికారులు చర్చలు జరుపుతున్నారని పరిశ్రమ వర్గాలు తెలిపాయి. 2017 తర్వాత పెద్ద ఎత్తున బోయింగ్ విమానాల కొనుగోలుకు చైనా ఆర్డర్ ఇవ్వడం ఇదే మొదటిసారి. వైమానిక చరిత్రలోనే ఇది అతి పెద్ద విమాన ఒప్పందం కాబోతోంది. కాగా ప్రస్తుతం రెండు దేశాల మధ్య కొనసాగుతున్న వాణిజ్య ఒప్పందాన్ని పొడిగించే విషయంపై కూడా చర్చ జరిగే అవకాశం ఉంది. ప్రస్తుతం అమలులో ఉన్న ఒప్పందం ప్రకారం చైనా నుంచి అమెరికాకు రేర్ ఎర్త్ ఖనిజాలు ఎగుమతి అవుతున్నాయి. సుంకాల పోరు తిరిగి ప్రారంభం కాకుండా నివారించాలని కూడా ఇరు పక్షాలు కోరుకుంటున్నాయి.బీజింగ్ పర్యటనలో లేని ఫస్ట్ లేడీట్రంప్ మూడు రోజుల చైనా పర్యటనలో ఆయన సతీమణి మెలెనియా ట్రంప్ భాగస్వామి కావడం లేదు. 2017లో ట్రంప్ దంపతులు బీజింగ్‌లో పర్యటించినప్పుడు మెలెనియా చైనా నాయకత్వం ఏర్పాటు చేసిన అనేక దౌత్య, సాంస్కృతిక కార్యక్రమాలలో పాలుపంచుకున్నారు. జిన్‌పింగ్ సతీమణి పెంగ్ లియువన్‌తో కలిసి అనేక కార్యక్రమాలకు హాజరయ్యారు. బెన్‌ఫాంగ్ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. పెకింగ్ ఒపేరా ప్రదర్శనను తిలకించారు. చైనా సంస్కృతిని ప్రతిబింబించే పలు ప్రదర్శనలకు హాజరయ్యారు. గ్రేట్ వాల్ ఆఫ్ చైనాను, బీజింగ్‌లో పాండా ఎగ్జిబిట్‌ను సందర్శించారు.మాటమార్చిన ట్రంప్

ఇరాన్‌పై సాగిస్తున్న యుద్ధానికి ముగింపు పలికే విషయంలో తమకు చైనా సాయం అవసరం లేదని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ చెప్పారు. ఎయిర్ ఫోర్స్ వన్ విమానంలో బుధవారం బీజింగ్ బయలుదేరడానికి ముందు వాషింగ్టన్ డీసీలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ యుద్ధంలో శాంతియుతంగానో లేదా మరో విధంగానో తాము విజయం సాధిస్తామని, ఎవరి సాయం అవసరం లేదని అన్నారు. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో సుదీర్ఘ చర్చలు జరపాల్సి ఉన్నదని, ఆయన చాలా మంచివాడని చెప్పారు. ఆ తర్వాత కొద్ది నిమిషాలకే మాట మార్చారు. 'చాలా విషయాలు మాట్లాడాల్సి ఉంది. వాటిలో ఇరాన్ ఉంటుందని నేను చెప్పను. ఎందుకంటే ఇరాన్ పూర్తిగా మా అధీనంలో ఉంది' అని తెలిపారు. యుద్ధాన్ని ముగించేందుకు జరుపుతున్న సంప్రదింపులకు సంబంధించి తాను తీసుకోబోయే విధాన నిర్ణయాలలో అమెరికా ప్రజల ఆర్థిక ఇబ్బందులు ఒక అంశం కాదని అన్నారు.'నేను అమెరికన్ల ఆర్థిక పరిస్థితులను గురించి ఆలోచించను. నేను ఎవరి గురించీ ఆలోచించను' అని చెప్పారు. తాను ఒకే విషయం గురించి ఆలోచిస్తానని అంటూ ఇరాన్ వద్ద అణ్వాయుధాలు ఉండనీయకూడదని, అదే తనను ప్రేరేపించే విషయమని చెప్పుకొచ్చారు. ఇరాన్ యుద్ధం కారణంగా అమెరికాలో ధరలు ఆకాశాన్ని అంటుతుండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ద్రవ్యోల్బణం అదుపు తప్పుతోంది. దేశీయంగా ట్రంప్‌పై ఒత్తిడి పెరుగుతోంది. అయితే యుద్ధం ఎక్కువ

కాలం కొనసాగబోదని, అది ముగిసిన తర్వాత చమురు ధరలు, ద్రవ్యోల్బణం అదుపులోకి వస్తాయని ట్రంప్ తెలిపారు. వందలాది చమురు ట్యాంకర్లు మధ్యప్రాచ్యాన్ని వదిలి బయటికి రావడం కోసం ఎదురు చూస్తున్నాయని చెప్పారు.

## చిరునోముల గ్రామంలో తెల్లబోయిన వారి కుటుంబ నిశ్చితార్థ వేడుకలో పాల్గొన్న మండల నాయకులు



బోనకల్ మే 13 ప్రజావేదిక ప్రతినిధి

బోనకల్ మండలచిరునోముల గ్రామంలో సీనియర్ నాయకులు తెల్లబోయిన రామారావు, కుమార్తె నిశ్చితార్థ వేడుకకు హాజరైన కాంగ్రెస్ నాయకులు బోనకల్ మండల అధ్యక్షుడు కర్నాటి రామకోటేశ్వరరావు,పైడిపల్లి కిషోర్ కుమార్, కాబోయే దంపతులను ఆశీర్వదించి వారిచ్చిన ఆతిధ్యాన్ని స్వీకరించటం జరిగింది. ఈ కార్యక్రమంలో చిరునోముల గ్రామ అధ్యక్షుడు నరసయ్య శాస్త్రి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ అనుమాలు వెంకటేష్, మాజీ సర్పంచ్ తెల్లబోయిన చిట్టెమ్మ, మాజీ ఉప సర్పంచ్ ఆముదాల పుల్లారావు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్ ధరించకపోవడం వల్ల వ్యక్తి మృతి...!

బయ్యారం,ప్రజా వేదిక న్యూస్,మే 13.



పోలీసులు పదే పదే ద్విచక్ర వాహన ప్రయాణంలో తప్పనిసరిగా హెల్మెట్ వాడాలని చెబుతున్న వాహనదారులు పట్టించుకోవడం లేదు. మహబూబాబాద్ నుండి ఇల్లందు వెళ్లే హైవే రోడ్డుపై బుధవారం ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న వ్యక్తి ట్రాక్టర్ ను ఢీ కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు.మృతి చెందిన వ్యక్తి హెల్మెట్ ధరించి ఉంటే ప్రాణాలు కాపాడుకునేవాడు.కేవలం హెల్మెట్ లేకపోవడం వల్లే సదరు వ్యక్తి తలకి బలమైన గాయం అయి మృతి చెందాడు.జిల్లాలో ఎస్పీ శబరిష్ ఆధ్వర్యంలో అనేక అవగాహన సదస్సు లు నిర్వహిస్తున్న వాహనదారుల నిర్లక్ష్యం వల్ల ద్విచక్ర వాహన ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి.ఈ ప్రమాదాల్లో 45 శాతం పైగా మరణాలు హెల్మెట్ ధరించకపోవడం వల్లే సంభవిస్తున్నాయాని పోలీస్ శాఖ వారు చెబుతున్నారు.హెల్మెట్ ధరిస్తే ప్రమాదం జరిగినప్పుడు ప్రాణాపాయం నుండి 70 శాతం మంది తప్పించుకోవచ్చని పోలీసులు తెలుపుతున్నారు.ప్రస్తుతం జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో 70 శాతం మరణాలు తలకు దెబ్బ తగలడం వల్లే జరుగుతున్నాయి.రోడ్డుపై ప్రయాణించే ద్విచక్ర వాహనదారుడు తప్పకుండ హెల్మెట్ ధరించాలని పోలీసులు వాహనదారులకు విజ్ఞప్తి చేస్తున్నారు..

## మొక్కజొన్నలు లోడైయున్న లారీలకు ట్రక్ షీట్ కొట్టి గోడౌన్ లోకి తరలించాలి.



### - తాసిల్దార్ కార్యాలయం ముందు రైతుల ధర్నా


చింతకాని మే 13 ప్రజా వేదిక ప్రతినిధి: వీరబాబు.

మొక్కజొన్న రైతుల సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ రైతులు చింతకాని తాసిల్దార్ కార్యాలయాన్ని ముట్టడించి ధర్నా నిర్వహించారు ఈ ధర్నాలో పాల్గొన్న సిపిఎం మదిర డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు మాట్లాడుతూ రైతులు నెల రోజుల నుంచి తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని కాటాలు వేయక గన్ని సంచులు లేక కాటాలు వేసిన బస్తాలు లారీ లేక గోడౌన్లు మొక్కజొన్నలు తరలించక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని ఈ ఇబ్బందులు చాలా ప్రభుత్వం కొత్తగా రోజురోజుకు నిబంధనలు మారుస్తూ రైతులను ఇంకా ఇబ్బందులు గురి చేస్తున్నారని కొనుగోలు కేంద్రానికి రోజుకి కేవలం 200 టన్నుల మాత్రమే ఆన్లైన్ చేయాలని కొత్త నిబంధనతో రైతులు స్వతగా డబ్బులు ఇచ్చి ఒక్కొక్క లారీకి 30 నుంచి 40 వేల రూపాయల కిరాయి భరించి తెచ్చుకొని లోడ్ చేస్తే ప్రభుత్వం అధికారులు ట్రక్ షీట్ కొట్టకుండా ఆన్లైన్ పరిమితి లేదని చెప్పడం వల్ల లారీలకు ఎత్తిన తర్వాత కూడా వారం రోజులు పది రోజులు అలానే ఉండాల్సి వస్తుంది. లారీలకు అదనంగా వెయిటింగ్ చార్జి ఇవ్వాల్సి వస్తుందని రైతుల ఆందోళన చెందుతున్నారని మరోపక్క వర్షాలు వస్తున్నాయి. అని ఆందోళన చెందుతున్నారని లోడ్ అయిన ప్రతి లారీకి ట్రక్ సీట్లు కొట్టి వెంటనే గోడౌన్లకు తరలించి అన్లోడ్ చేయాలని అధికారులు డిమాండ్ చేశారు వెంటనే స్పందించిన అధికారులు ఎమ్మార్వో ఎస్పై మాట్లాడి రోజుకు 2000 టన్నుల పర్మిషన్ ఇచ్చే విధంగా పై అధికారులు దృష్టికి తీసుకెళ్లి రైతుల డిమాండ్ మేరకు ఆన్లైన్ నిబంధన లేకుండా రైతులు పండించిన మొత్తం బస్తాలను కొనుగోలు చేసి గోడౌన్లు తరలించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ధర్నాలో దొబ్బల బాబు నన్నక గోవిందరావు తదిత రైతులు పాల్గొన్నారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన తిర్లాపురం గ్రామ సర్పంచ్ చాపల మడుగు వీరబాబు.

చింతకాని మే 13
ప్రజా వేదిక ప్రతినిధి: వీరబాబు.

చింతకాని మండలంలోని పాతర్లపాడు గ్రామంలోని గరికపాటి ప్రసాద్- సుజాత దంపతులు కుమార్తె శ్రావణి కళ్యాణి-వీరబాబు వివాహం అంగరంవైభవంగా పాతర్లపాడు పాతూరు ఆర్ సి యం చర్చి లోని నాగులవంచ విచారణ రాఫెల్ ఫాదర్ గారు పరిశుద్ధ వివాహం ఘనంగా జరిపించారు. ఈ వివాహానికి గ్రామ సర్పంచ్ చాపల మడుగు వీరబాబు హాజరై "నూతన దంపతులు నిండు



నూరేళ్లు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, సకల శుభాలతో తులతూగాలని మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు.

## ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యచరణ లో విద్యా వారోత్సవాలు భాగంగా సర్పంచ్ అవగాహన కార్యక్రమం.

### -చింతకాని మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ ఆధ్వర్యంలో.

చింతకాని మే 13 ప్రజా వేదిక ప్రతినిధి: వీరబాబు.

తెలంగాణ ప్రభుత్వం 'ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక'లో భాగంగా నేటి నుండి రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్టాత్మకమైన వారోత్సవాలనువిద్యా ప్రారంభించనుంది. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడం, విద్యా నాణ్యతను పెంచడం మరియు విద్యా రంగంలో ప్రభుత్వం సాధించిన విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యంగా ఈ ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. చింతకాని మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆఫీస్ నందు బుధవారం నాడు ఉదయం 10 గంటలకు ఈ నెల 11 నుంచి 17వ తేదీ వరకు వారం రోజుల పాటు విభిన్న కార్యక్రమాలతో ఈ వారోత్సవాలు సాగనున్నాయి. ఇందులో భాగంగా మే 12న పదో తరగతి ఫెయిలైన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణా తరగతులు, 14న 'ఆచార్య జయశంకర్ బడిబాట' ద్వారా ప్రభుత్వ బడుల్లో ప్రవేశాల పెంపు, మరియు 15న గ్రంథాలయ దినోత్సవం వంటి కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు, ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వంటి వినూత్న పథకాలపై ప్రజలకు



అవగాహన కల్పించనున్నారు.విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడానికి ప్రభుత్వం చేస్తున్న ఈ ప్రయత్నంలో ప్రజలందరినీ భాగస్వామ్యం చేయడమే ఈ వారోత్సవాల ప్రధాన ఉద్దేశం తెలియపరిచారు. మరియు మే నెల 16వ తారీకున రైతు వేదికలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక భాగంగా చింతకాని మండలంలో 10వ తరగతి ఎక్కువ మార్కులు సాధించిన వారికి సన్మాన కార్యక్రమం నిర్వహించబడుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చింతకాని మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ సలాది రామారావు, ఉపాధ్యాయులు, హెడ్మాస్టర్లు, చింతకాని మండలంలోని సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు.

బయ్యారం,ప్రజా వేదిక న్యూస్,మే 13.

బయ్యారం మండల కేంద్రానికి చెందిన ముదిరెడ్డి ఉపేందర్ రెడ్డి మేనకోడలు,గడ్డం రవీందర్ రెడ్డి,కవిత కుమార్తె కీర్తి రెడ్డి, రామసహాయం వినయ్ రెడ్డి వివాహ వేడుక గంధంపల్లి గ్రామపంచాయతీలోని వెనిగల్ల జగ్గయ్య ప్రజా కళ్యాణ మండపంలో బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ వేడుకకు బయ్యారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు రేలా ఆగిరెడ్డి,మాజీ ఎంపీపీ గుగులోత్ కిషన్ నాయక్,మాజీ జిల్లా కార్యదర్శి ములుకురి వీరారెడ్డి,బయ్యారం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు తగిర సత్తిరెడ్డి,నందగిరి భద్రయ్య,తుపాకుల సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## నీట్ ప్రశ్నాపత్రాల లీకేజీ కేంద్ర ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం.

### -సూరం సుధాకర్ రెడ్డి

బయ్యారం,ప్రజా వేదిక న్యూస్,మే 13.

దేశవ్యాప్తంగా దాదాపు 22 లక్షల మంది విద్యార్థులు హాజరైన నీట్ పరీక్ష నిర్వహణలో జరిగిన ప్రశ్నాపత్రాల లీకేజీ అత్యంత ఆందోళనకరమని బయ్యారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సూరం సుధాకర్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్రంలోనే సుమారు 71 వేల మంది విద్యార్థులు ఎంతో కష్టపడి, భవిష్యత్తుపై ఆశలు పెట్టుకుని నీట్ పరీక్ష రాశారని, అలాంటి కీలక పరీక్షల్లో అవకతవకలు చోటుచేసుకోవడం విద్యార్థులు, తల్లిదండ్రుల నమ్మకాన్ని దెబ్బతీసిందని పేర్కొన్నారు.కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వ వైఫల్యాల వల్లే ఈ పరిస్థితి



ఏర్పడిందన్నారు.దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న పరీక్షలను సక్రమంగా నిర్వహించలేని దద్దమ్మ ప్రభుత్వం కేంద్రంలో ఉండడం దురదృష్టకరమన్నారు.కేంద్ర ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తును కాపాడడంలో పారదర్శకమైన పరీక్షా వ్యవస్థను నిర్వహించడంలో పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. ప్రశ్నాపత్రాల లీకేజీ ఆరోపణలు దేశ విద్యా వ్యవస్థ పరువును దిగజార్చాయని,ఈ పరిస్థితి కేంద్ర ప్రభుత్వానికి సిగ్గుచేటని విమర్శించారు.ఈ సంక్షోభానికి పూర్తి బాధ్యత కేంద్ర ప్రభుత్వమే వహించాలని డిమాండ్ చేశారు.నీట్ ప్రశ్నాపత్రాల లీకేజీకి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.నీట్ పరీక్షలు రాసిన విద్యార్థులు,వారి తల్లిదండ్రులు ఎలాంటి ఆందోళనకు గురికాకుండా ధైర్యంగా ఉండాలని కోరారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని సుధాకర్ రెడ్డి భరోసా ఇచ్చారు.

## బోనకల్ రైతు వేదిక లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం

బోనకల్ మే 13 ప్రజావేదిక ప్రతినిధి (తెల్లబోయిన సుమన్)

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా విద్యుత్ శాఖకు సంబంధించి వ్యవసాయ క్షేత్రాలు సౌర విద్యుత్ కేంద్రాలు అనే కార్యక్రమంలో భాగంగా బోనకల్ మండలంలోని బోనకల్ రైతు వేదిక లో కార్యక్రమాని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మధిర ఆత్మ కమిటీ డైరెక్టర్ కందుల పాపారావు హాజరై మాట్లాడుతూ సోలార్ ప్రాజెక్టు వలన రైతులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని, ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం ఖమ్మం విద్యుత్ శాఖ ఎస్సీ ఇనుగుర్తి శ్రీనివాస చారి, రైతులకు విద్యుత్ శాఖకు సంబంధించి పలు విషయాలపై విషయదీకరించడం జరిగినది. అందులో సౌర విద్యుత్ పై వినియోగదారులకు అవగాహన మరియు ప్రభుత్వం అందించే వివిధ పథకాలు అయినటువంటి గృహజ్యోతి, పీఎం కుసుమ , పీఎం సూర్య ఘర్ , మరియు విద్యుత్ శాఖకు సంబంధించిన పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి వినియోగదారులకు విశదీకరించారు.ఈ కార్యక్రమంలో మధిర ఆత్మకమిటి డైరెక్టర్ కందుల పాపారావు, సీతానగరం సర్పంచ్ బిక్షయ్య , గోవిందాపురం సర్పంచ్ ఇస్రం కరుణ బోనకల్ మండల వ్యవసాయ అధికారి వినయ్, విద్యుత్ శాఖ ఏస్ఈ శ్రీనివాస చారి, ఏడిఇ ఆనంద్ కుమార్ విద్యుత్ సిబ్బంది , రైతులు పాల్గొన్నారు.

## నీట్ పై కదులుతున్న డొంక




న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా సంచలనం రేపిన నీట్ యూజీ-2026 ప్రశ్నాపత్రం లీక్ కేసులో దర్యాప్తు ముమ్మరమవుతోంది. రాజస్తాన్‌లోని జామ్‌వా రామ్‌గఢ్‌కు చెందిన మంగీలాల్, దినేష్ బివాల్ అనే ఇద్దరు సోదరులు పరీక్షకు వారం ముందే హర్యానాలోని గురుగ్రామ్‌కు చెందిన ఓ డాక్టర్ నుంచి రూ.30 లక్షలకు ప్రశ్నాపత్రాన్ని కొనుగోలు చేసినట్టు దర్యాప్తు సంస్థలు గుర్తించాయి. అనంతరం ఆ ప్రశ్నాపత్రాన్ని వారు పలువురు అభ్యర్థులకు విక్రయించినట్టు ఆరోపణలు ఉన్నాయి.ప్రశ్నాపత్రాన్ని తన కుమారుడినకి అందించిన నిందితుడుదర్యాప్తులో తేలిన వివరాల ప్రకారం.. రాజస్తాన్‌కు చెందిన ఇద్దరు సోదరుల్లో ఒకరు గురుగ్రామ్ వైద్యుడి నుంచి కొనుగోలు చేసిన ఆ ప్రశ్నాపత్రాన్ని నీట్‌కు సిద్ధమవుతున్న తమ కుమారుడికి అందించారు. ఆ తర్వాత వారు ఏప్రిల్ 29న సికార్‌లో పలువురికి విక్రయించినట్టు సమాచారం. దీంతో రాజస్తాన్‌లోని సికార్ ఈ ఏడాది పేపర్ లీక్ వ్యవహారానికి కేంద్రబిందువుగా మారింది. జామ్‌వా రామ్‌గఢ్ నుంచి ప్రశ్నాపత్రం ఎంబీబీఎస్ కౌన్సెలింగ్ ఏజెంట్ రాకేశ్ కుమార్ మండావారియాకు చేరగా, ఆయన దానిని మరొకరికి విక్రయించాడు. కోచింగ్ సెంటర్ల పరిసరాల్లో కార్యకలాపాలు నిర్వహించే రాకేశ్.. ఆ పేపర్‌ను రూ.30 వేలకు కేరళలో ఎంబీబీఎస్ చదువుతున్న సికార్‌కు చెందిన ఓ విద్యార్థికి అమ్మినట్టు ఆరోపణలు ఉన్నాయి.ఓ హాస్టల్ ఓనర్‌కు చేరిన ప్రశ్నాపత్రంఅటు తర్వాత పరీక్షకు ఒక రోజు ముందు సదరు విద్యార్థి సికార్‌లో పీజీ హాస్టల్ నడుపుతున్న తన తండ్రికి వాట్సాప్ ద్వారా ప్రశ్నాపత్రం పంపాడు. సికార్‌లోని ఒక స్నేహితుడి నుంచి తనకు ఈ ప్రశ్నాపత్రం అందిందనీ, హాస్టల్‌లో ఉన్న బాలికల (విద్యార్థినులు)కు దీనిని ఇవ్వాలని ఆ విద్యార్థి తన తండ్రికి చెప్పాడు. రేపు జరిగే పరీక్ష?లో ఇవే ప్రశ్నలు వస్తాయని కూడా చెప్పినట్టు దర్యాప్తులో తేలింది. అనంతరం ఆ ప్రశ్నాపత్రం హాస్టల్‌లో ఉన్న పలువురికి చేరినట్టు అధికారులు చెబుతున్నారు. కాగా ఈ కేసులో గురుగ్రామ్ డాక్టర్ కీలక పాత్రధారిగా ఉన్నాడు. ఈ ప్రశ్నాపత్రం మొదట మహారాష్ట్రలోని నాసిక్ ప్రింటింగ్ ప్రెస్ నుంచి చైన్ నెట్‌వర్క్ ద్వారా గురుగ్రామ్ వైద్యుడి వద్దకు చేరిందని, అక్కడి నుంచి రాజస్తాన్ సోదరులు ఇద్దరు కొనుగోలు చేసి, ఇతరులకు విక్రయించినట్టు రాజస్తాన్ పోలీసుల ప్రత్యేక దర్యాప్తు బృందం (ఎస్ఓజీ) అనుమానిస్తోంది. అయితే గురుగ్రామ్‌లోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) అధ్యక్షుడు డా.రాజేశ్ కతారియా మాట్లాడుతూ.. ఈ వ్యవహారంపై గురుగ్రామ్ వైద్యుడి గురించి తమను ఇప్పటివరకు ఎలాంటి దర్యాప్తు సంస్థ కూడా సంప్రదించలేదని తెలిపారు.ప్రశ్నాపత్రం లీకేజీపై నెలరోజుల ముందే సమాచారందర్యాప్తులో మరో కీలక అంశం వెలుగులోకి వచ్చింది. అరెస్టయిన సోదరులకు నెల రోజుల ముందే పేపర్ లీక్ అవుతుందని సమాచారం ఉన్నట్టు అధికారులు గుర్తించారు. వీరిలో దినేశ్‌కు ఒక రాజకీయ పార్టీతో సంబంధం ఉన్నట్టు కూడా సమాచారం. వీరి కుటుంబానికి చెందిన నలుగురు విద్యార్థులు నీట్‌లో అర్హత సాధించినట్టు కూడా దర్యాప్తు వర్గాలు చెప్తుండటం గమనార్హం.

సికార్‌లో వాట్సాప్, టెలిగ్రామ్ గ్రూపులతో ప్రశ్నాపత్రం షేరింగ్

ఇక ఈ ప్రశ్నాపత్రం లీకైన సికార్‌లో విద్యార్థులు, కోచింగ్ నిర్వాహకులు కలిసి వాట్సాప్, టెలిగ్రాఘమ్ గ్రూపు ఏర్పాటు చేసుకొని వాటి ద్వారా ప్రశ్నాపత్రాన్ని పంచుకున్నట్టు తెలుస్తోంది. నాసిక్ ప్రింటింగ్ ప్రెస్ నుంచి హర్యానా, జామ్‌వా రామ్‌గఢ్ మార్గంగా సికార్‌కు చేరిన ప్రశ్నాపత్రం , ఆ తర్వాత అక్కడి నుంచి జమ్మూకాశ్మీర్, బీహార్, కేరళ, ఉత్తరాఖండ్‌లకు వ్యాపించినట్టు అధికారులు అనుమానిస్తున్నారు.700 మందికి పంపిణీ చేసిన రాకేశ్ కుమార్కాగా డెహ్రాడూన్‌లో అరెస్టయిన రాకేశ్ కుమార్ మండావారియా దాదాపు 700 మంది విద్యార్థులకు ప్రశ్నాపత్రాన్ని పంపిణీ చేసినట్టు సమాచారం. అనంతరం ఆ పీడీఎఫ్ విస్తృతంగా చక్కర్లు కొట్టడంతో పాటు ప్రింటెడ్ కాపీల రూపంలో కూడా విక్రయించబడినట్టు సమాచారం. హర్యానాలో పేపర్ విక్రయించినట్టు ఆరోపణలు ఎదుర్కొంటున్న యశ్ యాదవ్‌ను కూడా పోలీసులు అరెస్టు చేశారు. మహారాష్ట్రలోని నాసిక్‌లో కూడా ఈ కేసుకు సంబంధించి ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. దీంతో నీట్ పరీక్ష లీక్ వ్యవహారంలో ఇప్పటికీ ఐదుగురు అరెస్టయ్యారు.ఈనెల 3న నిర్వహించిన నీట్ యూజీ 2026 పరీక్షను కేంద్ర ప్రభుత్వం అనుమతితో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) మంగళవారం రద్దు చేసిన విషయం విదితమే. అక్రమాలపై సమగ్ర దర్యాప్తు చేపట్టాలని కేంద్రం ఆదేశించడంతో సీబీఐ ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. కొత్త పరీక్ష తేదీలను 7 నుంచి 10 రోజుల్లో ప్రకటిస్తామని ఎన్‌టీఏ ఇప్పటికే స్పష్టం చేసింది. ఈ వ్యవహారంలో సీబీఐ క్రిమినల్ కుట్ర, మోసం, నమ్మకద్రోహం, సాక్ష్యాల ధ్వంసం తదితర అభియోగాలతో కేసు నమోదు చేసింది. అలాగే అవినీతి నిరోధక చట్టం, పబ్లిక్ ఎగ్జామినేషన్ ప్రివెన్షన్ ఆఫ్ అన్‌ఫెయిర్ మీన్స్ యాక్ట్-2024 కింద కూడా కేసులు నమోదు చేసింది.రాజస్తాన్ పోలీసుల ఎస్ఓజీ స్వాధీనం చేసుకున్న "కెమిస్ట్రీ గెస్ పేపర్"లో ఉన్న 410 ప్రశ్నల్లో దాదాపు 120 ప్రశ్నలు అసలు పరీక్షలో వచ్చినట్టు ప్రాథమిక విచారణలో తేలిందని అధికారులు తెలిపారు.

## ఖమ్మం జిల్లా స్థాయి స్వచ్ఛంద బడి బాట బైక్ యాత్ర ప్రారంభం

కల్లూరు మే 13 ప్రజావేదిక న్యూస్ ప్రతినిధి

కల్లూరు మండలం చెన్నూరు ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు దంతాల సుధాకర్ చేపట్టిన "జిల్లాస్తాయి స్వచ్ఛంద బడి బాట బైక్ యాత్ర " ను విద్యా వారోత్సవాలు లో భాగంగా ఈ రోజు కల్లూరు మండల విద్యా శాఖధికారి పి.నివేదిత, కల్లూరు మున్సిపల్ చైర్మన్ దరావత్ మోహన్, కల్లూరు మార్కెట్ కమిటీ చైర్మన్ భాగం నీరజ చౌదరి గార్లు సంయుక్తంగా ప్రారంభించారు.

ఈ సందర్బంగా సుధాకర్ మాట్లాడుతూ తాను గత 5 సంవత్సరముల నుండి ఈ బడి బాట బైక్ యాత్రను చేస్తూ ప్రభుత్వ పాఠశాల లోనే ఆట పాటల తో కూడిన నాణ్యమైన గుణాత్మక విద్య లభిస్తుందని,ప్రభుత్వం అన్ని రకాల మౌలిక సదుపాయలు కల్పిస్తూ ఉచిత పుస్తకాలు, నోటుబుక్స్, యూనిఫామ్స్, మధ్యాహ్నం భోజనం, రాగి జావా,గుడ్లు అందిస్తూ నాణ్యమైన ఉచిత విద్యను అందిస్తుంది కాబట్టి మీ పిల్లలను మీ ఊరి




ప్రభుత్వ బడి లోనే చేర్పించండి అని కోరుతూ బడులల్లో విద్యార్థుల సంఖ్య పెంచడానికి కృషి చేస్తున్నాను. ఈ సంవత్సరం జూన్ నెలాకరువరకు ఈ బైక్ యాత్ర చేసి పిల్లలు సంఖ్య పెంచుటకు కృషి చేస్తానని తెలిపారు.

ఈ బైక్ యాత్రలో,నో డ్రగ్స్, స్వచ్ఛభారత్, హరితహారం, రవాణా భద్రత రూల్స్ పై ఫ్లెక్సీ ల ద్వారా అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు.

మున్సిపల్ చైర్మన్ డి.మోహన్ మాట్లాడుతూ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు 2025 పొందిన సుధాకర్

స్వచ్ఛంద బడిబాట చేస్తు విద్యార్థుల సంఖ్య పెంచుటకు కృషి చేస్తున్నందుకు అభినందనలు తెలిపారు.


ఎంఈఓ , కల్లూరు మార్కెట్ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో పిల్లలందరిని ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని కోరుతూ

స్వచ్ఛంద బడిబాట బైక్ యాత్ర చేస్తున్న సుధాకర్ ను అభినందించారు. ఈ కార్యక్రమం లో కల్లూరు మున్సిపల్ కౌన్సిలర్ లు,మండలం లో సర్పంచ్ లు, తదితరులు పాల్గొని ఈ బడి బాట బైక్ యాత్ర చేస్తున్న సుధాకర్ సర్ ను అభినందించారు.

## కమదన నారమ్మ కు ఘనంగా నివాళులు అర్పించిన. కందాళ..

నేలకొండపల్లి మే 13 ప్రజావేదిక న్యూస్

నేలకొండపల్లి మండలం తిరుమలాపురం గ్రామానికి చెందిన తిరుమలాపురం గ్రామ సర్పంచ్. కమ్మ ధన ప్రవీణ్ మాతృమూర్తి నారమ్మ, ఇటీవల హార్ట్ ఎటాక్ తో మరణించగా. ఆ విషయం తెలుసుకున్న పాలేరు మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి, ఈరోజు ప్రవీణ్, నివాసానికి విచ్చేసి, కమదన నారమ్మ, చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వున్నం బ్రహ్మయ్య, వెన్నెంబోయిన శ్రీను, పైనంపల్లి సొసైటీ చైర్మన్ నాగబండి శ్రీనివాసరావు, కోనాయిగూడెం సర్పంచ్ కోటి సైదిరెడ్డి, మరికంటి




రేణుబాబు, సోషల్ మీడియా అధ్యక్షులు మాదాసు ఆదాం, తదితరులు పాల్గొన్నారు

## నూతన పట్టు వస్త్రాలంకరణ వేడుక పాల్గొన్న కందాళ..



నేలకొండపల్లి మీ 13 ప్రజావేదిక న్యూస్ నేలకొండపల్లి మండలం అప్పలనసింహాపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు వెంకటనర్సయ్య -శిరీషల, కుమార్తెలు యశస్విని-మనస్వి,నిలకు పట్టు వస్త్రల అలంకరణ వేడుక అప్పలనసింహాపురం గ్రామంలో జరిగినది ఈ వేడుకకు పాలేరు మాజీ శాసనసభ్యులు శ్రీ కందాళ ఉపేందర్ రెడ్డి, హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బ్రహ్మయ్య,పైనంపల్లి సొసైటీ చైర్మన్ నాగబండి శ్రీనివాస రావు, మండలం సెక్రెటరీ వెన్నంబోయిన శ్రీను, జిల్లా ఉద్యమకారుడు మరికంటి రేణుబాబు, మండల నాయకులు. హుస్సేన్, రామారావు, సోషల్ మీడియా అధ్యక్షుడు మాదాసు ఆదాం, సిద్దయ్య, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు